News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :181 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు

- తెలంగాణకు ఐదు రోజుల పాటు భారీ వర్ష సూచన
- జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల తదితర జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- వరంగల్, జనగాం సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు,

వివరాలు 2లో..

## ఆగస్టు 22 లోపు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం..?

- 22 తర్వాత శుభదినాలు కావు.. మిస్సయితే దసరా వరకు ఆగాల్సిందే!
- ఖమ్మం జిల్లా అశ్వారావుపేట సెగ్మెంట్ లో ప్రారంభించనున్న సీఎం?
- పలుచోట్ల చురుకుగా కొనసాగుతున్న నిర్మాణం



హైదరాబాద్: ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. ఈ నెలాఖరు నాటికి ఇండ్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 22తో శ్రావణ మాసం పూర్తవుతుంది. 23 వ తేదీ నుంచి భాద్రపద మాసం స్టార్ట్ అవుతుంది. సహజంగా భాద్రపద మాసాన్ని శూన్యమాసంగా పరిగణిస్తారు. ఈ నెలలో శుభకార్యాలు చేయరు. దీంతో శ్రావణమాసంలోనే పూర్తి చేయాలని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లా అశ్వారావు పేట సెగ్మంట్ పరిధిలోని చంద్రుగొండ మండలంలో సుమారు యాభై గృహాల నిర్మాణం పూర్తయిందని, వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించింది. ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలను నిర్మించాలని సంకల్పంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేక యాప్ ను రూపొందించింది. ఎలాంటి అక్రమాలు జరగకుండా కమిటీలు వేసింది. నిర్మాణం ప్రారంభించిన ప్రదేశం వివరాలను యాప్ లో పొందు పర్చింది. వాటికి జియో ట్యాగింగ్ కూడా చేసింది. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా అనేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన ఇసుకను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించింది. దీంతో నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. కొన్ని చోట్ల చివరదశకు చేరుకోగా మరికొన్ని చోట్ల పూర్తయ్యాయి. వాటిని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం.



# జిల్లాకు రూ. కోటి

## సహాయక చర్యలకు అవసరమైతే మరిన్ని నిధులిస్తాం
## అధికారుల సెలవులు రద్దు చేయండి
## కలెక్టర్లకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి ఆదేశం

రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ యంత్రాంగం నిశిత దృష్టి సారించిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడా ఏ చిన్న నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద సహాయ చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేశామని, అవసరమైతే మరిన్ని నిధులిస్తామని తెలిపారు. వర్షాల ప్రభావంపై మంత్రి గురువారం సీఎస్ రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 10 సెం.మీ. కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రెడ్ ఎలర్ట్ ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై అప్రమత్తం చేశారు. 'ఉమ్మడి పది జిల్లాలకు బాధ్యత వహిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులు సహాయ చర్యలను పర్యవేక్షించాలి. జిల్లాల్లో అధికారులు, సిబ్బంది ఎవరైనా సెలవుల్లో ఉంటే.. రద్దు చేసి వారిని వెనక్కు పిలిపించాలి. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి' అని ఆదేశించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 2 సెం.మీ వర్షానికే ముంపు సమస్య ఎదురవుతోందని, ఆయా ప్రాంతాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలతో హైదరాబాద్ నగరంతోపాటు జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నందున పరిష్కార చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఖమ్మం నుంచి పాల్గొన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇ
ప్పటివరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు నదులు, పాలేరు, వైరా లంకాసాగర్ రిజర్వాయర్లు నిలకడగా ఉన్నాయన్నారు. ఎగువ నుంచి వచ్చే ప్రవాహాన్ని అనుసరించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## సినీ పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదే

### టాలీవుడ్‌పై అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు



- జాతీయ అవార్డులకు ఎంపికైన వారిని సత్కరించకపోవడంపై అసంతృప్తి
- తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదేనని వ్యాఖ్య
- 'సైమా' స్పందించి విజేతలను సత్కరించడం అభినందనీయమన్న అరవింద్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగు చలన చిత్ర పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమాకు ఏకంగా ఏడు అవార్డులు వచ్చినప్పటికీ,

వివరాలు 2లో..

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- భారత రక్షణ చరిత్రలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయి
- సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి
- పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం
- మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సత్తాకు ఇది నిదర్శనం
- పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచన



వివరాలు 2లో..

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నేతలను వెంటనే విడుదల చేయాలి

- పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి ఇది నిదర్శనమని మండిపాటు
- పోడు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్



వివరాలు 2లో..

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు
- 30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్
- తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత
- విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు
- భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీ టీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని,



## రాహుల్ గాంధీ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తాం

- ప్రతిపక్ష నేతకు వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్య
- తెలంగాణ, కర్ణాటకలలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పని చేసినట్లని విమర్శ
- బీహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పని చేయవని చెప్పడమేమిటని నిలదీత



వివరాలు 2లో..

## జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్... 46కి పెరిగిన మృతులు



- జమ్ముకశ్మీర్ జలప్రళయంలో మరింత పెరిగిన మృతుల సంఖ్య... 46 మృతదేహాల వెలికితీత
- జమ్మూ కశ్మీర్ కిష్ట్వార్ జిల్లాలో కుండపోత వర్షంతో భారీ వరద
- ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది సహా 46 మంది దుర్మరణం
- వంద మందికి పైగా గాయాలు, కొనసాగుతున్న సహాయక చర్యలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రసిద్ధ మచ్చైల్ మాతా యాత్ర
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

వివరాలు 2లో..

# సినీ పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదే

- మొదటి పేజీ తరువాయి

చిత్ర పరిశ్రమ నుంచి సరైన స్పందన లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సైమా' అవార్డ్స్ బృందం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
"జాతీయ అవార్డులు రావడం మనందరికీ గర్వకారణం. ఒకప్పుడు ఒకటి రెండు అవార్డుల కోసం ఎదురుచూసేవాళ్లం. ఇప్పుడు ఏకంగా ఏడు పురస్కారాలు వచ్చాయి. ఇది ఒక పండుగలా జరుపుకోవాల్సిన సందర్భం. కానీ మన పరిశ్రమలో జాతీయ అవార్డులు వచ్చిన వారిని సత్కరించే సంప్రదాయం లేదు. "ఎవరి కుంపటి వారిదే" అన్నట్లుగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకుపోతున్నారు. ఈ పరిస్థితి మారాలి. జాతీయ పురస్కారాలకు ఎంపికైన వారిని ప్రోత్సహించి, గౌరవించాలి. 'సైమా' బృందం ఈ విషయంలో ముందుకొచ్చి, అవార్డు విజేతలను సత్కరించడం చాలా అభినందనీయం అని అల్లు అరవింద్ అన్నారు.
'సైమా' వేదికగా జాతీయ అవార్డుల విజేతలకు సత్కారం
సెప్టెంబరు 5, 6 తేదీల్లో దుబాయ్‌లో జరగబోయే 'సైమా' అవార్డ్స్ వేడుకకు ముందు, హైదరాబాద్‌లో ఈ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'సైమా' టీమ్ 71వ జాతీయ అవార్డుల విజేతలను సత్కరించింది. ఇందులో ఉత్తమ తెలుగు సినిమాగా నిలిచిన 'భగవంత్ కేసరి' దర్శకుడు అనిల్ రావిపూడి, 'బేబీ' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత అవార్డు పొందిన సాయి రాజేశ్, మరియు 'బేబీ' చిత్రంలోని 'ప్రేమిస్తున్నా' పాటకి ఉత్తమ గాయకుడిగా అవార్డు అందుకున్న పీవీఎన్ఎస్ రోహిత్‌లకు సత్కారాలు జరిగాయి.
ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ, నటులు సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా, మంచు లక్ష్మి,
నటి వేదిక వంటివారు ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొని, జాతీయ అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లు అరవింద్ చేసిన ఈ కీలక వ్యాఖ్యలు తెలుగు సినీ పరిశ్రమలో ఒక కొత్త చర్చకు దారితీశాయి. ఇలాంటి కీలక సందర్భాల్లో అందరూ కలిసికట్టుగా ఉండి, విజేతలను సత్కరించాలని ఆయన ఇచ్చిన పిలుపు ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. 46కి పెరిగిన మృతులు

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 160 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో వందల మంది ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సహాయక చర్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు.
ఉత్తరకాశీ విలయానికి.. 'క్లౌడ్ బరస్ట్' కారణం కాదా?
"కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు (%జశ్రీశీబఎఏబతీర్ అఅ ఖఅంస్త్రీఖుతీ%) చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి" అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ (%జీత్వఅఽతీu ాఱఅస్త్రష్ట్ర%) స్పందిస్తూ "చోసిటీలో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం" అని పేర్కొన్నారు.

**మాచైల్ యాత్ర నిలిపివేత**

రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీకి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ (%ఙీఎఎబ ఖుంస్త్రఎఅతీ%) డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

**హిమాచల్ ప్రదేశ్‌లో కూడా..**

హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు చేసుకొన్నాయి. శిమ్లా, లాహౌల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. హెల్ప్ లైన్ నంబర్లు ఇవే..**

కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది . ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. ఈ నంబర్‌లకు 9858223125, 6006701934, 9797504078, 8492886895, 8493801381, 7006463710 కాల్ చేయొచ్చని సూచించారు. అలాగే, కిశ్త్‌వాడ్ జిల్లా కంట్రోల్ నంబర్లు 01995-259555 %ఖఅఎ% 9484217492, పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 9906154100కు కాల్ చేయొచ్చని సూచించింది.

# పులివెందులలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైంది జగన్ అహం దించాలని వైసీపీ వాళ్లే నాతో చెప్పారు: బీటెక్ రవి

- పులివెందులలో ఊహించిన దానికంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందన్న బీటెక్ రవి
- వైసీపీ కార్యర్తలు జగన్ ను బూతులు తిడుతున్నారని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తలు మాతో చెప్పిన మాటలు వింటే జగన్ ఆత్మహత్య చేసుకుంటారన్న రవి



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీకి ఊహించిన దానికంటే ఎక్కువ మెజార్టీ వచ్చిందని ఆ పార్టీ పులివెందుల ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. రీ పోలింగ్ లో కూడా ప్రజలు కూటమి అభ్యర్థికే పట్టం కట్టారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కు 11 సీట్లు వచ్చాయని... ఇప్పుడు పులివెందులలో 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారని తెలిపారు.
గత ఐదేళ్లలో పులివెందులలో వైసీపీ కార్యకర్తలను జగన్ విస్మరించారని... వైసీపీ కార్యకర్తలు పులివెందులలో జగన్ ను బూతులు తిడుతున్నారని బీటెక్ రవి చెప్పారు. రీపోలింగ్ అడిగింది అవినాశ్ రెడ్డే అని... రీపోలింగ్ లో కూడా టీడీపీకే ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. జగన్ మాట్లాడితే గంగమ్మ జాతర, రప్పా రప్పా అంటున్నారని... పులివెందులలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైందని ఎద్దేవా చేశారు.
జగన్ ను, అవినాశ్ ను తాను గౌరవించే మాట్లాడతానని... కానీ వారు తన గురించి అసభ్యంగా మాట్లాడతారని విమర్శించారు. జగన్ అహంకారం దించాలని, ఎన్నికల్లో సహకరిస్తామని వైసీపీకి చెందిన చాలా మంది నాయకులు తమకు చెప్పారని వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు తమతో చెప్పిన మాటలు వింటే జగన్ ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఐదేళ్లు తమతో పని చేయించుకుని పావలా కూడా ఇవ్వలేదని వైసీపీ వాళ్లు తనతో చెప్పారని... మీకు సహకరిస్తామని వాళ్లు తనతో చెప్పినప్పుడు తాను నమ్మలేదని... కానీ ఎన్నికల తర్వాత ఇప్పుడు వారి మాటలను నమ్ముతున్నానని చెప్పారు. జగన్ పై వైసీపీ కేడర్ కు కసి ఉందని అన్నారు.

# పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై రోజా అనుమానాలు

- పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితంపై రోజా స్పందన
- టీడీపీకి 88 శాతం ఓట్లు రావడంపై తీవ్ర అనుమానం వ్యక్తం చేసిన రోజా
- సార్వత్రిక ఎన్నికల్లో 62 శాతం సాధించిన వైసీపీకి ఇప్పుడు 8 శాతమేనా అని ప్రశ్న
- స్వతంత్ర అభ్యర్థులకు 0, 1, 2 ఓట్లు రావడం విచిత్రంగా ఉందన్న రోజా
- ఇది అధికార దుర్వినియోగంతో వచ్చిన ఫలితమేనని తీవ్ర విమర్శ
- పులివెందుల తీర్పు ప్రజా తీర్పు ఎలా అవుతుందని నిలదీత



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితాలపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఫలితం ప్రజా తీర్పులా లేదని, ఇది పూర్తిగా అధికార దుర్వినియోగం, అవకతవకల ఫలితమని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల లెక్కింపులో తేడాలను గణాంకాలతో సహా వివరిస్తూ ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల జడ్పీ టీసీ పరిధిలో వైసీపీ 62 ఓటు శాతం సాధించింది. అత్యంత ప్రతికూల పరిస్థితులలో జరిగిన ఎన్నికల్లో 62 శాతం ఓట్లు సాధించిన పార్టీకి, జగన్ అన్నకు అనుకూల వాతావరణం నెలకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.95 శాతం ఓట్లు రావడం ఏమిటో?అదే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల పవనాలు వీచిన సమయంలో పులివెందుల జడ్పీ టీసీ పరిధిలో టీడీపీ సాధించింది 24 శాతం ఓట్లు మాత్రమే. ఎన్నికల హామీలు అమలు చేయకుండా పులివెందుల మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టిన ప్రతికూల పరిస్థితులలో టీడీపీకి 88 శాతం ఓట్లు రావడం ఏమిటో? మరోవైపు, ఐదుగురి స్వతంత్ర అభ్యర్థులకు వరుసగా 0, 1, 2, 3, 4 ఓట్లు రావడం ఏమిటో?అంటే... పోటీ చేసిన అభ్యర్థి తాలుకా ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి ఓటు వేయరా?ఇంకా విచిత్రంగా, పోటీ చేసిన అభ్యర్థి తన ఓటును కూడా తాను వేసుకోలేదా?... ఈ ఫలితాన్ని మనం నమ్మాలా? అధికార దుర్వినియోగం, అవకతవకలతో పులివెందుల తీర్పు ప్రజా తీర్పు ఎలా అవుతుంది..." అంటూ రోజా తీవ్రస్థాయిలో స్పందించారు.

## రాహుల్ గాంధీ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తాం

రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.
బ్యాలెట్ పేపర్ కాదని నాటి రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించిందని గుర్తు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్లు, బీహార్‌లో ఓడిపోతామని భావించి ఈవీఎంలు పనిచేయడం లేదని అంటారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో గెలిచారని, అక్కడ రెండు లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయని అన్నారు. అక్కడ ఆయన దొంగ ఓట్లతో గెలిచారని, ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోరనున్నామని తెలిపారు.బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, ఉత్తర ప్రదేశ్‌లో అఖిలేశ్ యాదవ్ అర్ధాంగి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై అనుమానాలు ఉన్నట్లు రఘునందన్ రావు పేర్కొన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదని మండిపడ్డారు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు.భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు.రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు

- మొదటి పేజీ తరువాయి

నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో... ఎల్లుండి ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో, ఆ తర్వాత రోజు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.
ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, జగిత్యాల, జనగాం, కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నేతలను వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా పలువురు ఇతర నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతులకు అండగా నిలిచినందుకు బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రైతుల చేతికి సంకెళ్లు వేశారని, వారి కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేశారని... ఇది రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. పోడు రైతులను వేధించడం మాని, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
పోలీసుల అదుపులో ఉన్న ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని అన్నారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.
పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రముఖ ఒగ్గు కళాకారుడు బీర్ల బుచ్చయ్య గారికి ఘన నివాళి



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ప్రముఖ ఒగ్గు కళాకారుడు బీర్ల (కోరే) బుచ్చయ్య గారు ఈరోజు ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు...ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బుచ్చయ్య గారి మరణం ఒగ్గు కళామండలికి తీరని లోటుగా తెలిపారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, %ూాజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కురుమ సంగం ప్రధాన కార్యదర్శి బండ శివాజీ నాయకులు పంజాల నర్సయ్య, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఎలగందుల సైదులు, కోరే పాండు, కొంగరి పరుశరాములు, రంగ పరుశరాములు, పంజాల కాశీనాథ్, కోరే అశోక్, బండ సత్తయ్య, పోలేపాక నరేశ్, తొండల అనిల్, కోరే మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున మిత్రుడు కాటం మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్** :యాదాద్రి భువనగిరి:–జిల్లా ఆత్మకూరు (యం)మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కాటం మల్లేష్ గారు అనారోగ్యంతో ఇటివల మరణించడం జరిగింది. వారి కుటుంబానికి గ్రామ శాఖ అధ్యక్షులు దొండ పురుషోత్తం రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారు సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ,?5000 రూపాయలు ఆర్థిక సహకారం వారి కుటుంబానికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తుమ్మల గూడెం భరత్ బాకీ శ్రీధర్ కొంపెల్లి వెంకటేష్ మరాటి నరసయ్య మహమ్మద్ రహీం వడ్డెబోయిన యాద నరసయ్య మారుపాక శేఖర్ తదారులు పాల్గొన్నారు

# ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి ..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -14:** ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.

ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు.

రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో స్టేషన్ ఘనపూర్

**ఈ నెల 19 న జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి.**



**సీకే న్యూస్ ఆగస్టు 14 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలి . బండారి సురేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలెక్షన్ ప్రచారంలో వికలాంగులకు , ఇతర పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచాలి లేకుంటే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు డిమాండ్ చేశారు. ఈ నెల 19 న స్టేషన్ ఘనపూర్ లో జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ధర్మసాగర్ మండల కేంద్రం లో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బండారి సురేందర్ మాదిగ ,

గద్దల సుకుమార్ మాదిగలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ ప్రచారంలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులతో మాట్లాడుతూ ఈ నెల పెన్షన్ తీసుకుంటే మీకు వికలాంగులకు 4016 లు చేయూత పెన్షన్ దారులకు 2016 లు వస్తున్నాయి కానీ నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మాకు అధికారం ఇస్తే వచ్చే నెల నుంచి వికలాంగులకు 4016 లు ఉన్న పెన్షన్ 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి కూటమి ప్రభుత్వం వికలాంగులకు 6000 భరోసా పెన్షన్ దారులకు 4000 ఇస్తుందని మరియు మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు కండరాల క్షీణత ఉన్న వికలాంగులకు 15000 రూపాయలు ఇస్తుందని తెలిపారు. లోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ లో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని , ఈనెల 19 న జరుగు సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల్లా శివ మాదిగ , బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు వేలేర్ ఇంచార్జ్ , హనుమకొండ మనోజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ వేలేర్ మండల అధ్యక్షులు , సోంపల్లి అన్వేష్ మాదిగ ధర్మసాగర్ మండల అధ్యక్షులు , బొడ్డు ప్రణయ్ మాదిగ , పుట్ట ప్రశాంత్ మాదిగ , పొడిశెట్టి ప్రతాప్ మాదిగ , పుట్ట ప్రభాకర్ మాదిగ , బొడ్డు సుశీల్ కుమార్ మాదిగ , బొడ్డు దీపాక్ మాదిగ , అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు.

- మంత్రులు పొంగులేటి, తుమ్మల.
- సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఆగస్టు 14,** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.




పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ .. జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు, ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు.

జిల్లాలో భద్రాచలంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్‌టిఆర్ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మరియు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు, పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు %-% మొత్తం 7 బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఓ ఎస్ డి వెంకటరమణ మరియు ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారతం

**సీకే న్యూస్ ఆగస్టు 14 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
జయహో జయహో
భరతావణి జయహో
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
తెల్లవాడి తూటాలకు
ఒరిగిన నరకంఠాలెన్నో
వలసొచ్చిన దుర్మార్గులు
దోచిన మన సంపదెంతో
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
భగత్ సింగ్ దిక్కారం
ఈ నేల పౌరుషం
ఆజాద్ హింద్ ఫౌజు
నేతాజీ తిరుగుబాటు
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
అల్లూరీ పౌరుశం
మణ్యంలో చైతన్యం
జన్మభూమి పోరులోన
వీరత్వం అమరత్వం
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
గాంధీజీ పోరాటం
ఉప్పు సత్యాగ్రహం
సమరం శాంతియుతం
విజయం మనపరం
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
జయహో జయహో
భరతావణి జయహో
వీరుల త్యాగఫలం
స్వతంత్ర భారతం
జయహో జయహో
భరతావణి జయహో
జయహో జయహో
భరతావణి జయహో

రచన: డా. పల్లెర్ల నిరంజన్ రెడ్డి

# ఆర్ ఐ ఎం సి ప్రవేశ పరీక్ష సత్తా చాటిన పలమనేరు విద్యార్థి



**పలమనేరు ఆగస్టు 14 సి కె న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన శేగు పవన్ కుమార్, అమృత వీరి కుమార్తె ,ఎస్ దర్శిని ప్రియా, రాష్ట్రీయ ఇండియన్ మిల్ట్రీ కళాశాల ప్రవేశ పరీక్షలో సత్తా చాటింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ముగ్గురు మాత్రమే ఈ పోటీ పరీక్షలో సెలెక్ట్ అయ్యారు.అందులో మన పలమనేర్ అమ్మాయి ఎంపిక కావడం హర్షణీయం ఈ సందర్భంగా తోటి విద్యార్థులు తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు అమ్మాయిని ప్రోత్సహించి అభినందించారు.

## ప్రచురణార్థం

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు...

- మంత్రులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల
- భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -14:** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు, పాలేరు, వైరా, లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, ప్రమాదకర స్థితిలో లేవని అన్నారు. పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్, పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్టంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడిన చోట యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యా%శీ%డం గా చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎం. వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పాలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులకి పరిమితమైతే చర్యలు తీసుకునేది ఎవరు?










- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు
- ఈ ప్రజా పరిపాలనలో పరిపాలన ఉందా ?
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.
- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ ఓ సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవి పల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,** లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, మండలంలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి.. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తికావచ్చినాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు. నోటీసులు అందజేశాము అంటూ ప్రత్యక్షంగానే అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారు. నోటీసులు అందజేసిన తర్వాత మరి ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలవదా అని అనుకుంటున్న ప్రజలు. గత కొన్ని నెలలుగా నోటీసులు ఇస్తూనే ఉన్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు పంచాయతీ మండల అధికారులు నిర్మాణ దారులకు నోటీసులు అందజేస్తారు మరి ఎన్ని నోటీసులు అందజేస్తారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అన్నది ఇక్కడ సమస్యగా మారింది. ఎవరు అడిగినా నోటీసులు అందజేశాము అంటున్నారు తప్ప తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఎందుకు తీసుకోలేకపోతున్నారు అంతుచిక్కని ప్రశ్న. అంత పెద్ద భవనం పూర్తి కావస్తుంది అంటే మండలాధికారుల అండదండలు లేవంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలబడుతూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శిలకు కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ లు పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్న ఆదివాసి నాయకులు ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చే వరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణ దారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ఎంపీ ఓ సెక్రెటరీ లపై చర్యలు తీసుకోవాలి నిర్మాణాలను నిలుపుదల చేయవల సిందిగా కోరుతున్న ప్రజలు. మరి అధికారులు ఈ ప్రజా పరిపాలన ప్రభుత్వంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఎటువంటి చర్యలు చేపడుతారు వేచి చూడాల్సిందే.

# ఏపీలో అన్ని పంచాయతీల్లో రేపు ప్రత్యేక గ్రామసభలు

**సీ కే న్యూస్ శ్రీకాకుళం జిల్లా, ప్రతినిధి జామి గోవిందరావు,**

ఏపీలో మూడు కీలక అంశాల పై గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.

పునరుత్పాదక ఇంధన పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించడం, పశుసంవర్ధకశాఖ సహకారంతో కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం, పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంపై ప్రధానంగా గ్రామసభల్లో చర్చించి తీర్మానాలు చేయాలని కేంద్రం సూచించింది. స్థానిక సంస్థల పాలనలో ప్రజల భాగస్వామ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తా యని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఈ మేరకు రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో శు క్రవారం ప్రత్యేక గ్రామసభల నిర్వహణకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ చర్యలు చేపట్టింది.

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా 40 ఇండ్ల కేటాయింపు పూర్తి
- పింజర మడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -14:** లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

: ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 14,** రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు. చంద్రుగొండ పరిధిలోని సీతాయిగూడెం నుండి తిప్పనపల్లి వైపు ఉధృతంగా ప్రవహిస్తున్న ఎదుళ్ల వాగును గురువారం ఎస్పీ సందర్శించారు.

# బస్వాపురం మాజీ సర్పంచ్ రాసాల వెంకటేష్ చేసిన సేవలు మరువలేనివి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14.** నివాళులర్పించిన ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

రాసాల వెంకటేష్ బసవపురం మాజీ సర్పంచ్ చేసిన సేవలు మరువలేనివని దశదిన కర్మ సందర్భంగా వారికి నివాళు లర్పించిన ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికిఅనేక సేవలు అందించి గ్రామ పురోగతికి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు అందించినబువనగిరి బార్ ఆసోసియేషన్ సభ్యులు రాసాల శ్రీకాంత్, తండ్రి రాసాల వెంకటేష్ మాజీ సర్పంచ్ బస్వాపురం దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన వారిలో ఆల్ ఇండియా లాయర్స్ యూని, ఐ లు జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బబ్బురి హరినాథ్, గోదా వెంకటేశ్వర్లు,ఐ లు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, ఐ లు జిల్లా నాయకులు యాదసు యాదయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# ధర్మసాగర్ లో ఎరువుల గోదాంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





సీకే న్యూస్ ఆగస్టు 14 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:రైతులకు ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు.

ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోదాంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సరఫరా చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. వర్షాకాలంలో రైతులకు ఎరువుల కొరత రానివొద్దని, లిక్విడ్ రూపంలో లభించే నానో డీఏపీ, నానో యూరియా అవసరమైనంత రైతులకు ఎప్పుడూ అందుబాటో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే ముప్పారం, నారాయణగిరి గ్రామంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ పీఏసీఎస్ చైర్మన్ కు సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత ఉండకూడదని, రైతులకు సరిపడా ఎరువులను గోదాం నిర్వాహకులు అడిగిన వెంటనే పంపించాలని ఆదేశించారు. ఎరువుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికీ తీసుకురావాలని రైతులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అందుబాటులో ఎరువులు ఉండే విధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం



సి కె న్యూస్ ఆగస్టు 14 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎస్సెస్సి 2002-03 బ్యాచ్ స్నేహం అనేది కష్టసమయంలో తోడుగా నిలబడినప్పుడే తన అసలైన అర్థాన్ని చూపుతుంది అనే సామెతను నిజం చేస్తూ, చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2002-03 విద్యాసంవత్సరపు ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఒక హృదయాన్ని హత్తుకునే ఉదాహరణ సృష్టించారు. ఈ బ్యాచ్‌కు చెందిన వారి స్నేహితుడు ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన పెసరు రవీందర్ (జేసీబీ) ఇటీవల తన తండ్రి పెసరు కుమారస్వామిని కోల్పోయాడు. ఈ ఆకస్మిక దుర్ఘటనతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన స్నేహితులు, రవీందర్‌కు అండగా నిలుస్తూ ?25,000 ఆర్థిక సాయం అందజేశారు.సురేష్, ఎండి అసాద్, కీర్తి, నారాయణ, సారంగా, పని, గొడుగు, సాంబరాజు, రాజు, శ్రీనివాస్, వెంకటేష్, బిక్షపతి, సార్ నరేష్, తిరుపతి, భాస్కర్, బాలరాజు, అనిల్, శ్రీనివాస్, చిలుక, అశోక్, చుక్క, రాజేష్ వంటి తోటి మిత్రులు ఈ సహాయానికి ముందుకు వచ్చారు. ఎవరి వృత్తి, స్థితిగతులు ఎలా ఉన్నా, ఒకరి బాధను అందరూ తమ బాధగా భావించి ఈ సాయం అందించడం స్నేహబంధానికి ప్రతీకగా నిలిచింది.

ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, ఒకరి ఆపదలో అందరూ కలసి నిలబడిన మానవత్వానికి ప్రతీక. స్నేహితుల ఈ త్యాగం, పరస్పర విశ్వాసం, నిస్వార్థ సహకారం సమాజంలో మరెందరికో ప్రేరణనిస్తోంది. “మనిషి వద్ద సంపద, స్థానం ఎంత ఉన్నా, ఆపదలో తోడు నిలిచే మనుషులు ఉంటేనే జీవితం సార్థకం అవుతుంది” అనే సందేశాన్ని వీరు అందించారు.

గ్రామస్థులు, పరిచయస్తులు ఈ స్నేహితుల చర్యను అభినందిస్తూ, “ఇలాంటి మానవీయ విలువలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలి” అని ప్రశంసిస్తున్నారు. నిజమైన స్నేహం అంటే ఇదే అని చెప్పేలా ఈ సంఘటన అందరికీ ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వలిగొండ మండల నాయకులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం ఈరోజు చౌటుప్పల్, జయ కన్వెన్షన్ హాల్లో తుమ్మల ఆనంద్, గ్రామ కార్యదర్శి కూతురు ప్రణవి, వినయ్ కృష్ణ,వివాహానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, నరసయ్య గూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్,, తుమ్మల శ్రీనివాస్, వలిగొండ టిఆర్ఎస్ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్ము నరేష్ రెడ్డి, వలిగొండ ఓబీసీ సెల్ మండలాధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, అడ్వకేట్ తుమ్మల నాగరాజు, అరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ ,ఆవుల సత్యనారాయణ, తుమ్మల పద్మనాభం, తుమ్మల పెద్ద శ్రీను, శ్రీధర్, శ్రవణ్, ఎలిమినేటి వెంకటేశం, బోగారం అంజయ్య, వెంపటి మహేష్, ఆకుల చంటి, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రొద్దుటూరు మూసీ వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి.....

- సిర్పంగి స్వామి
- సిపిఎం మండల కార్యదర్శి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14. పొద్దుటూరు గ్రామం నుండి వర్కట్పల్లి గ్రామానికి వెళ్లే మూసి వంతెన పై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం రోజున ప్రొద్దుటూరు గ్రామంలో మూసి వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ,పాలకులు మారిన ప్రొద్దుటూరు మూసీ నదిపై బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని దీంతో ఈ మూసి నదిపై నుండి గ్రామంలోని అనేకమంది నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల్లో పని చేసేవారు ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటారని అదేవిధంగా మూసి పక్కన గల పంట పొలాలకు నిత్యం రాకపోకలు కొనసాగించడానికి వెళుంటారని వారితోపాటు చౌటుప్పల్ మరియు పోచంపల్లి ప్రాంతాల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లే అనేకమంది ప్రయాణికులు అకాల వర్షాలు వచ్చినప్పుడు మూసి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు కొనసాగించడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయంలో వారు వలిగొండ మీదుగా సుమారు 25-నుండి 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుందని వెంటనే ఈ మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు

గతంలో అనేక ప్రభుత్వాలు,పాలకులు అధికారాన్ని చేపట్టిన నూతన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టలేకపోయారని ప్రస్తుత ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు

అదేవిధంగా ఎదుల్లగూడెం రైల్వే బ్రిడ్జి భారీ వర్షాలు వచ్చినప్పుడు పూర్తిగా నిండిపోయి ప్రయాణికులు ఆ మార్గం ద్వారా ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది జరుగుతుందని అండర్పాస్ నిర్మాణం చేపట్టిన మార్గం సక్రమంగా లేకపోవడంతో ఏదులగూడెం పొద్దుటూరు గ్రామాలకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించాలని మార్గాన్ని ప్రయాణికులకు అనుకూలంగా మార్చాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి వలస లింగం,నాయకులు పలుసం బాలయ్య,బత్తుల నరసింహ, భూమి బాలశంకర్,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, దండు వేణు, ధనుంజయ, నరసింహ,ముత్తయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వారం రోజులలో రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి
- పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతంకు పైగా ఉండాలి
- యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ వివరాలు 10 రోజులలో అప్ డేట్ చేయాలి
- ప్రణాళికాబద్ధంగా పీఎం శ్రీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి నెలా 4వ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -14:విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. వివరాల నమోదు, ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, మధ్యాహ్న భోజనం, బ్యాగ్ లెస్ డే నిర్వహణ, కేజీబీవి, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ గైడ్ లైన్స్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించవచ్చని అన్నారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, వివిధ హెడ్ క్రింద నిధులు మంజూరు చేసినప్పటికీ చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అపరిశుభ్రత, నిరుపయోగంగా ఉన్న పాత సామాన్లు కనిపిస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఏక రూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ లకు మెమో జారీ చేయాలని అన్నారు. వారం రోజులలో నోట్ బుక్స్, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాల, ఏక రూప దుస్తుల పంపిణీ పూర్తి చేయడంతో పాటు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. పాఠశాలలకు పిల్లలు సరిగ్గా హాజరు కాకపోతే సిలబస్ సకాలంలో పూర్తి కావడానికి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతం పైగా ఉండాలని అన్నారు. జిల్లాలో కొంతమంది విద్యార్థులు ఎఫ్.ఆర్.ఎస్. లో రిజిస్టర్ కాలేదని, వీరి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే ఉపాధ్యాయుల జాబితా అందించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించిన వివరాలు వంద శాతం అప్ డేట్ చేయాలని అన్నారు. పోర్టల్ లో త్రాగునీటి సరఫరా లేని పాఠశాలల వివరాల ప్రకారం క్రాస్ చెక్ చేసి 10 రోజుల్లో వివరాలు అందించాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టాయిలెట్స్ ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరా లేదని పోర్టల్ లో నమోదయిందని, ఆ వివరాలు క్రాస్ చెక్ చేయాలని అన్నారు.

జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలు, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని, ఆధార్ కార్డు లేని పిల్లలకు మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తప్పనిసరిగా అపార్ జనరేట్ కావాలని, దీనికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు గైడెన్స్ జారీ చేయాలనీ కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే అదనపు కంప్యూటర్లను ప్రొక్యూర్ చేసి అందిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 56 వేలకు పైగా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ఉన్న 236 పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని అన్నారు. జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలోని స్టాఫ్ ను జిల్లాలో అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిరుపయోగంగా ఉన్న పాత ఫర్నిచర్, ల్యాబ్ సామాగ్రినీ పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. పాఠశాలలో రెగ్యులర్ గా శ్రమదానం నిర్వహించాలని అన్నారు. పీఎం శ్రీ నిధులను పాఠశాలలు సమర్థవంతంగా వాడుకోవాలని అన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పన, క్రీడలు ఆడేందుకు సామాగ్రి ప్రొక్యూర్మెంట్ మొదలగు అవసరాలకు వినియోగించాలని అన్నారు. పక్కా ప్రణాళికతో పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఇస్రో స్టేషన్ పరిశీలనకు టూర్ పంపే విధానం ప్లానింగ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ఎంపికకు పాటించాల్సిన పద్ధతి పై గైడ్ లైన్స్ తయారు చేయాలని అన్నారు. విద్య అనేది తరగతి గదులలోనే కాకుండా మొక్కలు పెంపకం, అనర్గళంగా మాట్లాడటం, డిబేట్ లలో పాల్గొనడం, క్రీడలు ఆడటం, పాటలు పాడటం వంటి అనేక రకాలుగా ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇకనుంచి ప్రతి నెల 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా నిర్వహించాలని, ఆ రోజు స్పోర్ట్స్, డిబేట్, పాటలు పాడటం, మొక్కల పెంపకం, మాక్ అసెంబ్లీ పిల్లలతో ఏర్పాటు చేయడం, పిల్లలు సరదాగా గడిపేలా ప్లానింగ్ చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగపద్మజ, ఎం.ఈ.ఓ. లు, సి.ఆర్.పి. లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ లు, ఏఎంఓ., సిఎంఓ., ప్లానింగ్ కోఆర్డినేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీ కొన్న కారు, యువకుడు మృతి



ఆగస్టు 14 ( సీ కే న్యూస్) చేగుంట:నార్సింగి, బైక్ ను ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి, వివరల ప్రకారం వల్లూరి గ్రామానికి చెందిన యువకుడు మృత్తి జాతీయ రహదారి 44 మండల పరిధి వల్లూరు వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ బీమరి సృజన, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామానికి చెందిన ఆనందాస్ శేఖర్ (35) తన పొలానికి గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు. రామాయంపేట వైపు వెళుతున్న కారు శేఖర్ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీ కొట్టగా రోడ్డు పై పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సృజన సిబ్బంది తో పాటు చేరుకుని క్షతగాత్రుని 108 వాహనంలో బంధువుల అభీష్టం మేరకు చికిత్స కోసం నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న శేఖర్ ను డాక్టర్లు పరీక్షించి మరణించినట్లుగా నిర్ధారించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించినగ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.

# రైతుకు యూరియా కొరత, బారులు తీరిన జనం



ఆగస్టు 14 ( సీ కే న్యూస్ ) చేగుంట : కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం మాటలకే పరిమితం, యూరియా కోసం చేగుంట లోనీ వివిధ గ్రామాల రైతులు ఆగ్రో రైతు సేవ కేంద్రం దగ్గర, ముందుగా రైతులు భారీగా క్యూలైన్ లో నిలబడి యూరియా కొనుగోలు చేస్తున్నారు. అగ్రోస్ వారు యూరియా కావలిసిన వారు, రైతులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురవాలి అని బోర్డు పెట్టారు. ఒకవైపు భారీ నుండి, అతిభారీ వర్షాలు అని ప్రభుత్వ అధికారులు ప్రకటించిన, లెక్క చేయకుండా రైతులకు యూరియా కోసం కష్టాలు తప్పడం లేదు అని వాపోతున్నారు. ఇప్పటికైన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, యూరియా పైన దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కొరత

- పదేళ్లలో ఎట్లా లేదు.. ఇప్పుడు ఎట్లా వచ్చింది..?
- యూరియ కొరత తీర్చాలని రైతుల పక్షాన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలసి డిమాండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు
- సొసైటీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు





**సికె న్యూస్ ప్రతినిధి:**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సకాలంలో యూరియ ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులకు గురిజెస్తున్నట్లు, ఆందోళనలో ఉన్నట్లు జూలూరుపాడు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కదం తొక్కరు ఆయన మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వంలో యూరియ కోసం పడిగాపులు కాసే పరిస్థితి లేదు.. సకాలంలో యూరియా పెట్టుబడి సహాయం ఇచ్చిన ఘనత కెసిఆర్ అన్నారు గత పదేళ్ళ క్రితం చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం రైతులు క్యూ లైన్లో ఉండే వారు అలాంటి పరిస్థితి నుండి పదేళ్లలో యూరియ కొరత ఉందని ఏ ఒక్క రైతు అడిగిన పరిస్థితి లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ అదే పునరావృతం అయ్యిందని, యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొరత తీర్చాలని డిమాండ్ చేసారు. అనంతరం స్థానిక సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం,సీఈఓ రెడ్డి గారికి వినతిపత్రం అందజేసినారు

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా భూక్యా సేవా, స్థానిక నాయకుడు, రైతులు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్ ),ఆగస్టు 14,**శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ముందస్తుగా గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో చిన్నారులు గోపికలుగా శ్రీకృష్ణులుగా వేషధారణలో వచ్చి వేడుకలలో పాల్గొని అందరిని అలరించినారు వేష ధారణలో ఉన్న విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అష్టమి రోజు జన్మించినందున అందరూ ఈరోజును కృష్ణాష్టమిగా జరుపుకొని ఉట్టి కొట్టటం ఆనవాయితీ అలాగే మన పాఠశాలలో కూడా శ్రీకృష్ణుని యొక్క పుట్టినరోజును మనందరం కూడా ఈ విధంగా వేడుకలు నిర్వహించుకొనుచున్నాను మనమందరము కూడా మన సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను మన పాఠశాలలో జరుపుకొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడ పూన్యా నాయక్ పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి ఉపాధ్యాయులు గంగా , సుధాకర్ , రేణుక , సునీత , లలిత , భవాని, రజిత , కావ్య మరియు సరస్వతి , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఎన్ ఎస్ టి రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి - వై విక్రమ్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారిపై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్ ఎస్ టి రోడ్ నిర్వాసితులు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని, వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని, అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు, వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లినిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వీరభద్రం, ఎస్ కె హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, శివా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రెస్‌మీట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- హాజరైన టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ
- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు 14 :**ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ గురువారం ఘనంగా జరిగింది.

ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం లాంటి ప్రెస్‌క్లబ్‌ను అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ చేపట్టబోయే కార్యకలాపాలకు యూనియన్ అండదండలు అందచేస్తుందన్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యత్వం, భవిష్యత్ కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ ఆదర్శవంతంగా పని చేయాలన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూపాల్, మహేందర్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, జర్నలిస్టులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఇదే

ఉపాధ్యక్షులుగా మారబోయిన శ్రీనివాస్(ఖమ్మం టివి), మల్లిఖార్జున్(ఆంధ్రప్రభ), ఎనిగండ్ల శ్రీన(సూర్య), జి.రామారావు(ప్రెస్‌మీడియా), శివాజీ(భద్రాద్రి న్యూస్) ఎన్నికయ్యారు.

సహాయ కార్యదర్శులుగా జుజ్జూరి ఉపేందర(సాక్షి), ఇంద్రసేన(ప్రజాపక్షం), గోసు నాగేశ్వరరావు(ఫాస్ట్ న్యూస్), బుర్రి శ్రీనివాసరావు(పయనీర్), బిజ్జాల భాస్కర్(మనప్రజాప్రతినిధి) ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా నాగేశ్వరరావు(విజన్ ఆంధ్రా), టి.అశోక్(యువగళం), మందా వెంకటేశ్వర్లు(పోరాటగళం) ఎన్నికయ్యారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 14,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సదుపాయాలను అందిస్తున్నారు. ఆ విషయం గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి తాము కూడా జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని ఉద్దేశంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. అందులో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2025 సంవత్సరం మొదటి నుండి ఇప్పటి వరకు 306 మంది వివిధ హోదాలో ఉండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న వ్యక్తులు లొంగిపోయారని తెలిపారు. ఆపరేషన్ చేయుత ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై క్షీణ దశలో ఉన్న మావోయిజాన్ని వీడి లొంగిపోతున్న వారికి ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు అందేలా పోలీసులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. లొంగిపోయిన దళ సభ్యులకు తక్షణ సాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు అందించామన్నారు. ఇకనైనా తప్పు పట్టిన సిద్ధాంతాలను వీడి మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మావోయిస్టులకు సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్.





**తల్లాడ, ఆగస్టు 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, పద్మావతి దంపతుల కుమారుడు వీరేంద్రబాబుకు లిఖితతో వివాహం గురువారం తల్లాడలోని ఆర్ బీ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు కాప సుధాకర్,నాయకులు రాయల రాము, గుర్రం శ్రీను, మారెళ్ల లక్ష్మణరావు,జక్కంపూడి కిషోర్, కేతేపల్లి భాస్కర్ రావు, లచ్చిరెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉద్యమ యోధుడు జడల వెంకటేశ్వర్లు మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



**సికే న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కారేపల్లి మండల నివాసి జడల వెంకటేశ్వర్లు గారి అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొద్ది రోజుల క్రితం ఖమ్మం కార్పొరేషన్ లో ఉద్యమకారులతో కలిసి దోకుమర్తి సుబ్బారావు ఇంటి వద్ద కలసినప్పుడు ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన జడల వెంకటేశ్వర్లు ఇప్పుడు మన మధ్య లేరు అనే విషయం నమ్మలేకపోతున్నా అని నామ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, కారేపల్లి మండల అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. తాను పదిహేను, పదిహేడవ లోక్‌సభల్లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా మండల సమస్యలు వచ్చినప్పుడు తనతో చర్చించి, పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తుచేశారు.జడల వెంకటేశ్వర్లు గారి మరణం బీఆర్ఎస్ పార్టీకి, అలాగే వైరా నియోజకవర్గానికి తీరని లోటు అని నామ అన్నారు. వారం రోజుల వ్యవధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు ఉద్యమకారులు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

జడల కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, నామ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి...

**ఎల్బీనగర్, సీ కే న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులను నియమించడం, సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు రావాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలసి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లో లెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డిఆర్ఓ సంగీత, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# డెంగీ కంగారొద్దు

వానాకాలం రాగానే దోమలు విజృంభిస్తుంటాయి. వీటితో పాటే జ్వరాలూ చెలరేగుతుంటాయి. వీటిల్లో డెంగీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే చాలామంది ప్లేట్‌లెట్ల గురించి తీవ్ర ఆందోళన చెందుతుంటారు. నిజానికి అంత కంగారు అవసరం లేదు. అందరికీ ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సిన అవసరం రాదు. చాలావరకూ మామూలు చికిత్సతోనే జ్వరం తగ్గుతుంది. కాబట్టి డెంగీ తీరుతెన్నులు, చికిత్స, నివారణ మీద సరైన అవగాహన కలిగుండటం తప్పనిసరి.

**ఒక రకంతో ఒకసారే కానీ..**

ఈడిస్ జాతి దోమలు కుట్టటం ద్వారా డెంగీ వైరస్‌లు వ్యాపిస్తాయి. దోమ కుట్టిన 3-14 రోజుల్లో ఎప్పుడైనా ఇన్‌ఫెక్షన్ తలెత్తొచ్చు. ఈ వైరస్‌లలో ప్రధానంగా నాలుగు రకాలున్నాయి. ఒక రకంతో ఒకసారే ఇన్‌ఫెక్షన్ వస్తుంది. అయితే మరో రకం వైరస్‌తో రెండోసారి వస్తే తీవ్రంగా ఉంటుంది. మొదటి రకం వైరస్‌ను ఎదుర్కోవటానికి పుట్టుకొచ్చిన యాంటీబాడీలు రెండో రకం వైరస్‌ను కణాల్లోంచి నిర్మూలించ లేవు. దీంతో ఇన్‌ఫెక్షన్ చాలా తీవ్రంగా ఉంటుంది. కాబట్టే తగు జాగ్రత్త అవసరం. ఎవరికైనా నాలుగు వైరస్‌లతో నాలుగు సార్లు డెంగీ వస్తే జీవితంలో మళ్లీ ఎప్పుడూ వచ్చే అవకాశమే ఉండదని చెప్పుకోవచ్చు.

**మామూలు చికిత్సతోనే**

ఒక మాదిరి డెంగీ జ్వరానికి పారాసిటమాల్ మాత్రలే సరిపోతాయి. అలాగే ఓఆర్ఎస్ పొడి కలిపిన నీళ్లు తాగుతుండాలి. వాంతులవుతుంటే వీటిని తగ్గించే మందులూ అవసరం. చాలామందికి దీంతోనే డెంగీ నయమవుతుంది.

**ఆసుపత్రిలో ఎప్పుడు?**

మామూలు చికిత్సతో తగ్గకపోయినా, తీవ్ర డెంగీ లక్షణాలు కనిపిస్తున్నా ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాలి. రక్తం చిక్కబడటంతో డెంగీ తీవ్రదశ మొదలవుతుంది. ఇది సాధారణంగా 24-48 గంటల వరకూ కొనసాగుతుంది. ఆ తర్వాత దానంతటదే కుదురుకుంటుంది. కానీ కొందరికి గంటల్లోనే పరిస్థితి విషమించొచ్చు. కాబట్టి రక్తం చిక్కదనాన్ని తెలిపే హిమటోక్రిట్/ప్యాక్డ్ సెల్ వాల్యూమ్, ప్లేట్‌లెట్ల సంఖ్యను తెలిపే రక్త పరీక్షలు తరచూ చేస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకోవాల్సి ఉంటుంది. ఊపిరితిత్తుల్లోకి ప్లాస్మా ద్రవం లీకై, ఆయాసం వస్తుంటే వెంటిలేటర్ అమర్చి చికిత్స చేయాల్సి ఉంటుంది.

**ప్లేట్‌లెట్లు పడిపోయినా..**

ప్లేట్‌లెట్లు 40 వేలకు, 30 వేలకు పడిపోయా యని అతిగా గాబరా పడొద్దు, భయపడొద్దు. ఎందుకంటే డెంగీలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గటం వల్ల మరణించటం చాలా అరుదు. అందరికీ వీటిని ఎక్కించాల్సిన అవసరం లేదు.

ప్లేట్‌లెట్ల సంఖ్య లక్ష కన్నా తగ్గినప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. 50వేల కన్నా తక్కువకు పడిపోతే నిశితంగా గమనిస్తూ ఉండటం ముఖ్యం.

20 వేల కన్నా తగ్గిపోయి, రక్తస్రావ లక్షణాలు కూడా కనిపిస్తున్నట్టయితే ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సి ఉంటుంది.

అదే 10వేల కన్నా తగ్గితే రక్తస్రావం అయినా, కాకపోయినా ప్లేట్‌లెట్లు ఎక్కించాలి.

ప్లేట్‌లెట్లను ఇతర రక్త పదార్థాల మాదిరిగా ఫ్రిజ్‌లో నిల్వ చేయలేం. అందువల్ల దూర ప్రాంతాల నుంచి సరఫరా చేసి, ఎక్కించే క్రమంలో కొన్నిసార్లు బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. కొందరికివి రక్తంలోకి విస్తరించి, ప్రాణాపాయమూ సంభవించొచ్చు.

**చేయకూడనివి**

కార్టికోస్టిరాయిడ్లు ఇవ్వద్దు. ఇవి పేగుల్లో రక్తస్రావం, గ్లూకోజు బాగా పడిపోవటం, రోగనిరోధకశక్తి తగ్గటానికి దారితీస్తాయి.

డెంగీకి ప్రత్యేకించిన యాంటీ వైరల్ మందులేవీ లేవు. వైరల్ ఇన్‌ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయవు కాబట్టి వీటిని వాడొద్దు.

ముందుజాగ్రత్తగా ప్లేట్‌లెట్లు ఎక్కిస్తే ప్రయోజనం లేదు. ఇది తీవ్ర డెంగీ ముప్పునేమీ తగ్గించదు. పైగా ద్రవాల మోతాదు పెరిగి, ఎక్కువరోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుంది.

అనవసరంగా సెలైన్ ఎక్కించొద్దు. నోటితో ద్రవాలు తీసుకోలేకపోతున్నా, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఎక్కువున్నా, రక్తపోటు బాగా పడిపోయినా సెలైన్ అవసరం. అదీ తగినంత మోతాదులోనే ఎక్కించాలి. మూత్రం తగినంతగా వస్తున్నా, రక్తం పలుచగా అవుతున్నా సెలైన్ మోతాదు తగ్గించాలి.

**లక్షణాలు ఇవీ..**

డెంగీ వైరస్ సోకినా అందరికీ జ్వరం రాకపోవచ్చు. ఓ 10% మందిలోనే ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. దీంతో ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం.. అతి తీవ్రంగా, తల పగిలిపోతోందేమో అన్నంత తలనొప్పి.. కళ్ల వెనక నొప్పి, వాంతి, వికారం, ఒళ్లు నొప్పులు, నడుం నొప్పి, కీళ్ల నొప్పులు, ఆకలి తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామందికి ఒకట్రెండు లక్షణాలతోనే ఆగిపోవచ్చు కూడా. కొందరు తీవ్రదశకు చేరుకోవచ్చు.

**ఆ సమయాల్లో..**

దోమలు ఎప్పుడైనా కుట్టొచ్చు గానీ ఉదయం 6-8 గంటలు, సాయంత్రం 4-6 గంటల మధ్యలో ఎక్కువగా కుడతాయి. కాబట్టి ఈ సమయాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలి.

**బొప్పాయితో జాగ్రత్త**

ప్లేట్‌లెట్లు పెరగటానికి కొందరు బొప్పాయి ఆకుల రసం తాగిస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఆకు రసంతో పేగుల్లో పుండ్లు పడే అవకాశముంది. అదేపనిగా బొప్పాయి, కివీ వంటి పండ్ల రసాలు తీసుకోవటమూ తగదు. ఇవి మితిమీరితే పొటాషియం మోతాదు ఎక్కువై, రక్తపోటు పడిపోవచ్చు.

**హెచ్చరిక సంకేతాలు ఇవీ..**

డెంగీలో జ్వరం తగ్గాకే అసలు ప్రమాదం మొదలవుతుంది. ప్లేట్‌లెట్లు తగ్గటం, రక్తనాళాల్లోంచి ద్రవం లీకవటం, రక్తంలో హిమోగ్లోబిన్ పెరగటం, రక్తం చిక్కబడటం అప్పుడే ఆరంభమవుతుంది. దీంతో మెదడు, కాలేయం, గుండె, ఊపిరితిత్తుల వంటి కీలక అవయవాలు దెబ్బతినటం, షాక్ సిండ్రోమ్ వంటి తీవ్ర అనర్థాలు తలెత్తుతాయి. కాబట్టి హమ్మయ్య జ్వరం తగ్గిందని అనుకోవద్దు. కొన్ని హెచ్చరికలను బట్టి తీవ్రదశ సంకేతాలను పసిగట్టొచ్చు. వీటిని గమనిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

నివారణే ఉత్తమం

**దోమలు కుట్టకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.**

పూల కుండీలు, కూలర్లలలో నీరు ఎప్పటికప్పుడు మారుస్తుండాలి.

నీళ్ల ట్యాంకులు, బకెట్ల వంటి వాటిపై మూత పెట్టాలి.


పాత టైర్లు, కొబ్బరి చిప్పల వంటి వాటిని పారెయ్యాలి.

కిటికీలు, తలుపులకు జాలీలు బిగించుకోవాలి.

పడుకునేటప్పుడు దోమతెరలు వాడుకోవాలి.

బయటకు వెళ్లినప్పుడు పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాలి.

కాళ్లకు, చేతులకు దోమలను తరిమే క్రీములు రాసుకోవాలి.



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు- పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

**ఏంటీ సమస్య?**

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్‌పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు- ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

**రెండు రకాలు**

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్‌పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్‌పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్‌పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

**లక్షణాలు, సంకేతాలు**

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫొ ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

**నిర్ధారణ ఎలా?**

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్స్‌లర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్‌ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆఫ్తల్మోస్కోపీ, స్లిట్‌ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్‌తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

**చికిత్స ఏంటి?**

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్‌తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

**నివారించుకోవచ్చా?**

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియాగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.

# బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి.
మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు.కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది.
మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



**వైష్ణవి చైతన్య ఆమె ధరించే ప్రతి చీరను నిజంగానే రాక్ చేస్తుంది**



**ప్రియా నీలిరంగు చీరలో మెరిసిపోయింది, చక్కదనం ఎప్పుడూ స్టైల్‌గా పోదు**

# స్టార్ హీరో మూవీలో తమన్నా, ఈసారైనా అలా కనిపించేనా?



మిల్కీ బ్యూటీ తమన్నా సుదీర్ఘ కాలంగా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతున్న విషయం తెల్సిందే. ఈమె మొదటి సినిమా శ్రీ విడుదలై 20 ఏళ్లు పూర్తి అయింది. అయినా కూడా బిజీగానే సినిమాలు చేస్తూ ఉంది. చాలా తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. ఇప్పటికీ ఈమె చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి అంటే ఏ స్థాయిలో ఈమె ఇండస్ట్రీలో బిజీగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో ఈమె జోరు మామూలుగా లేదు. ఈమెకు బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ స్థాయిలో ఫాలోవర్స్ ఉంటారు. అంతే కాకుండా ఈమె ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల్లోనే ఐటెం సాంగ్ అనగానే గుర్తుకు వచ్చే పేరుగా మారి పోయింది. తమన్నా ఐటెం సాంగ్ చేస్తే సూపర్ హిట్ ఖాయం అని చాలా మంది బలంగా నమ్ముతున్నారు.

**ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా తమన్నా**

ఈ మధ్య కాలంలో తమన్నా హీరోయిన్‌గా కంటే ఎక్కువగా ఐటెం సాంగ్స్ లో కనిపించింది. దాంతో ఆమె ఫ్యాన్స్ ఒకింత నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. స్టార్ హీరోల సినిమాలో ఐటెం సాంగ్స్ చేయడం, అవి హిట్ కావడం బాగానే ఉంది. కానీ హీరోయిన్‌గా హీరోలతో సినిమాలు చేయడం ఎప్పుడు అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. తమన్నా నుంచి మళ్లీ ఆ తరహా సినిమాలను ఆశిస్తున్నామని చాలా మంది అభిమానులు చెబుతూ ఉన్నారు. హీరోయిన్‌గా తమన్నా ఫుల్ లెంగ్త్ పాత్రలు చేయాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎట్టకేలకు ఐటెం సాంగ్ లో కాకుండా ఒక బాలీవుడ్ సినిమాలో తమన్నాకు ఛాన్స్ దక్కింది. ప్రస్తుతం ఆ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతోంది.

**షాహిద్ కపూర్ రోమియోలో తమన్నా**

విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో షాహిద్ కపూర్ హీరోగా రూపొందుతున్న సినిమాలో తమన్నా ముఖ్య పాత్రలో కనిపించబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. మొదట ఈ సినిమాకు అర్జున్ ఉస్తార అనే టైటిల్‌ను అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ టైటిల్‌ను రద్దు చేసి చివరకు 'రోమియో' అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేయడం జరిగింది. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఆమెతో పాటు తమన్నా సైతం ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. సినిమాలో ఐటెం సాంగ్‌ను బాలీవుడ్ మరో యంగ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.